ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
మంగళవారం
18 ఫిబ్రవరి 2025


# పదవ తరగతి ప్రత్యేక తరగతులపై పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** పదవ తరగతి ప్రత్యేక తరగతుల పై మండల ప్రత్యేకాధికారులు ప్రతిరోజూ పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రాజర్శి షా అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి మండలాల వారీగా పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందనీ, ప్రతీ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన తో పాటు, మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్, ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల పై దృష్టి సారించాలని, విద్యార్ధులు ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థుల కోసం రూపొందించిన అభ్యాస దీపికలు, తెలుగు , హిందీ, ఇంగ్లీషు, లాంగ్వేజ్ లకు సంబంధించిన సబ్జెక్ట్ టీచర్స్ లకు ఇవ్వడం జరిగిందని, అభ్యాస దీపికల పై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రోజు ప్రత్యేక తరగతులకు హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేయాలనీ ,గంటపాటు విద్యార్ధులతో కలసి సబ్జెక్టుల పై నివృత్తి చేయాలనీ అన్నారు.

అనంతరం జన్ మన్ యోజన పథకం కింద చేపడుతున్న అంగన్వాడి భవనాలు, కొత్త అంగన్వాడి భవనాలు మంజూరైన వాటి నివేదికలు త్వరగా పంపాలని డిడబ్ల్యూఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

## జాతీయ రహదారిపై రాస్తారోకో



**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ మండలం రేపల్లెవాడ గ్రామ సమీపమున గల మహేశ్వరి జిమ్మింగ్ మిల్లు, శ్రీరామ జిన్నింగ్ మిల్లు ల వద్ద సోమవారం బెల్లంపల్లి నియోజకవర్గం లోని పత్తి రైతులు పత్తి కొనుగోలు చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. అంతకుముందు పత్తి రైతులు జాతీయ రహదారి 363 పై కూర్చొని సిసిఐ వారు పత్తి కొనుగోలు చేపట్టాలని కోరుతూ రాస్తారోకో చేపట్టారు. దీంతో జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పత్తి రైతులు మాట్లాడుతూ గత వారం రోజులుగా పత్తిలోడుతో తీసుకువచ్చిన వాహనాలను సీసీఐ వారు తూకం చేయకపోవడంతో జిన్నింగ్ మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తుందని పత్తి రైతులు వాపోయారు. సిసిఐ వారు జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ సర్వర్ డౌన్ ఉందని చెబుతూ పత్తి కొనుగోలు చేయడం లేదని, దీంతో తాము వారం రోజులుగా జిన్నింగ్ మిల్లుల వద్ద నిద్రాహారాలు మాని ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ వారు పత్తి కొనుగోలు నిలిపివేయడంతో జిన్నింగ్ మిల్లుల యజమానులు సిండికేట్ అయి పత్తి ధరను తగ్గించి పత్తి కొనుగోలు చేస్తున్నారని, దీంతో చేసేదేమీ లేక తాము జిన్నింగ్ మిల్లుల వద్దకు తీసుకు వచ్చిన పత్తిని తక్కువ ధరకే అమ్మి నష్టపోతున్నామన్నారు. పత్తి రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న తాండూర్ సీఐ కుమారస్వామి, ఎంపీడీవో పి శ్రీనివాస్,తాండూర్ ఎస్సై డి కిరణ్ కుమార్,ఆర్ ఐ ఇజాజోద్దీన్, లు సంఘటన స్థలం వద్దకు చేరుకొని రైతుల సమస్యలు విని రాస్తారోకో ధర్నాను విరమింప చేశారు. అనంతరం పత్తి రైతుల సమస్యలపై సీసీఐ అధికారులతో మాట్లాడి వారు చెప్పిన విధంగా ఆదిలాబాద్ లో గల సిసిఐ డిఎం తో మాట్లాడి పత్తి రైతుల సమస్యలను సీసీఐ అధికారికి వివరించారు. జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ సర్వర్ డౌన్ ఉండడంతో పత్తి కొనుగోలు చేయడం లేదని, సిసిఐ ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు రాగానే పత్తి కొనుగోలు చేస్తామని అధికారులకు వివరించారు.



# మెనూ ప్రకారమే పిల్లలకు పౌష్టిక భోజనం అందించాలి

**ఉద్యమ కెరటం, పెంచికల్ పేట :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం బొంబాయిగూడ లో అంగన్వాడీ కేంద్రాన్ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన పౌష్టిక ఆహారంతో మధ్యాహ్నం భోజనం అందించి ,పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని విద్య భోదన అందిస్తూ బాధ్యత గా చూసుకోవాలని అంగన్వాడీ ఆయాలను కోరారు.



# బీజేపీ, బీఆర్ఎస్ ఒకే గూటి పక్షులు

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** బీజేపీ, బీఆర్ఎస్ ఒకే గూటి పక్షులని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఏలేటి మనోజ్ రెడ్డి (బన్నీ) ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని , బోథ్ నియోజకవర్గని అన్ని విధాలుగా అభివృద్ధి వైపు నడిపిస్తున్న ఆడే గజేందర్ న్యాయకత్వంలో చేరడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, వచ్చే ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ సంద్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ,యువ నాయకులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. గత పది సంవత్సరాలుగా లేని అభివృద్ధిని కేవలం ఒక్క సంవత్సరంలోనే చేసి చూపిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి ఖచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఎందరో యువకులను ,పెద్ద పెద్ద నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని,గెలిపించు కుందామని తెలిపారు. అయనతో పాటు యువ నాయకుడు కిరణ్ కూడా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాథోడ్ కమల్ సింగ్, కపిల్ దేవ్, రమేష్ యువ నాయకులు తొడశం శంకర్, యండి సద్దాం,లక్కాన్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్ధికి ఘన సన్మానం



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ - కరీంనగర్ -నిజామాబాద్ - మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "అల్ఫోర్స్" వి.నరేందర్ రెడ్డి సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆయనను ఘనంగా శాలువతో సన్మానించారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి సీతక్క ,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ కేంద్ర మంత్రివర్యులు వేణుగోపాల చారి, కరీంనగర్ గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్, అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క గార్లు నియోజకవర్గ ఇంచార్జులు, పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు.

# విజయవంతం చేయండి



**ఉద్యమ కెరటం,ఉట్నూర్:** ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి మండలాల పట్టభద్రుల సమావేశం మంగళవారం ఉట్నూర్ లోని పెర్కగూడ జేసీఎన్ ఫంక్షన్ హాల్ లో ఉంటుందని బహుజన పట్టభద్రుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లె ప్రజ్ఞశీల్ తెలిపారు. బహుజన బిడ్డ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ హాజరువుతుననారన్నారు. నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలు బాగా తెలిసిన నాయకుడు,బీసీ బిడ్డ,ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని నిరుద్యోగుల, విద్యార్థుల, పట్టభద్రుల తరపున ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నారన్నారు. సమావేశానికి నిరుద్యోగ, విద్యార్థి, మేధావులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రాడ్యుయేట్ ఫోరమ్ నార్నూర్, గాదిగూడ ఇంచార్జి శశాంక్ సూర్యావంశీ,బాలరాజ్ జాదవ్,ఉట్నూర్ మండల అధ్యక్షులు నేతావత్ రవి కుమార్,బి ఎస్పీ మండల వైస్ ప్రెసిడెంట్ సంతోష్ బోస్లె, తాడిహత్నూర టౌన్ ప్రెసిడెంట్ రాజ్ వీర్ కలవలే,కనక బాలాజీ, రాజేష్,రోహిత్,విద్యార్థులు ఆలం రఘు, కుడిమేత భీమ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలపై ఉన్న ఆసక్తి.. హామీలపై లేదు



**ఉద్యమ కెరటం, తిర్యాణి:** ఎన్నికలపై ఉన్న ఆసక్తి కాంగ్రెస్ కు హామీల అమలుపైలేదని బీజేపీమండల మాజీ అధ్యక్షుడు పులి వెంకటేశ్ అన్నారు. సోమవారం బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అమలు కానీ అమలు చేయలేని అసత్యపు అబద్ధపు హామీలను ఇచ్చి ఎలాగోలాగా తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలన్నా దురాశతో దుర్బుద్ధితో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై కనబరుస్తున్న ఆసక్తి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలపై ఎందుకు చూపించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని, ప్రత్యేక శాఖలను కేటాయించి అభివృద్ధికి చేయూత అందిస్తామని, మొదటి అసెంబ్లీలో సమావేశంలోనే 100 రోజుల్లో బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించి వ్యాపార రంగంలో విద్యారంగంలో యువకులకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని చెప్పి మాటమార్చి అటు మహిళా సోదరీమణులకు ఒక్కొక్కరికి 2500 చేయూత అందిస్తామని 500 రూపాయలకే ప్రతి ఇంటికి గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి కౌలు రైతుకు ఋణాళిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు.

# ధనస్వామ్య రాజకీయాలను ఓడిద్దాం

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి



**ఉద్యమ కెరటం, దహెగాం:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నేపథ్యంతో పాటు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై స్పష్టమైన అవగాహన అనుభవం కలిగిన నాయకుడు అశోక్ కుమార్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై, అధ్యాపకులపై ఉందని టీఎస్ యూ టీ ఎఫ్, జిల్లా నాయకులు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సోమవారం దహెగాంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమాలతో సంబంధం లేని వారు డబ్బు సంచులతో వక్రమార్గాలతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి చూస్తున్నారని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రైవేటు విద్యాసంస్థలు యజమానులు ప్రయత్నం చేస్తున్నారని, వీరి పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తతతో ఉండాలన్నారు. విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలకోసం నిరంతరం పోరాటాలు చేస్తూ నిజాయితీ నిబద్ధతకు మారు పేరుగా నిలిచిన అశోక్ కుమార్ కి యూనియన్లు, జండాలు, ఎజెండాలకు అతీతంగా ఆత్మ ప్రభోధానుసారం ప్రధమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి , జిల్లా కార్యదర్శి మహిపాల్ జిల్లా, కమిటీ సభ్యులు హరీష్, దహెగాం మండల అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియులో కార్మికుల చేరిక



**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** మంచిర్యాల జిల్లాలోని మందమర్రి డివిజన్ లో పనిచేస్తున్న సివిల్ కాంట్రాక్టు కార్మికులు సిఐటియు చేస్తున్న పోరాటాలను చూసి ప్రభావితులై సిఐటియు లో చేరుతున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ సోమవారం సివిల్ ఆఫీసు ప్రాంగణంలో కార్మికులకు కండువలు కప్పి స్వాగతిస్తూ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల బతుకులు మారట్లేదని ఉద్యోగ భద్రత లేక చాలీచాలని వేతనాలతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వాలు కార్పోరేట్లను సహకరించేలా కొత్త చట్టాలు తీసుకొస్తున్నాయని ఆయన వెల్లడించారు. సింగరేణి మనుగడ, ఉత్పత్తి విషయంలో కాంట్రాక్ట్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి బ్రతుకులు మాత్రం మారట్లేదు అని ఎద్దేవా చేశారు. కార్మికుల వేతనాల విషయంలో అగ్రిమెంట్ల పట్ల ఎలాంటి చొరవ చూపని సింగరేణి యాజమాన్యానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులంతా మమేకమై హక్కుల సాధనకై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, సంకె రవి, సాంబార్ వెంకటస్వామి, కుమార్, శ్రీనివాస్,రాజేశం,రమేష్ తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



ఉద్యమ కెరటం, తాండూర్: తాండూర్ మండల కేంద్రంలోని సేవా జ్యోతి శరణాలయంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం తాండూర్ మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, పేద ప్రజలకు సేవ చేయాలని కోరారు. అనంతరం సేవా జ్యోతి శరణాలయం లోని అనాథ పిల్లలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూసల ప్రణయ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు బోడ సతీష్, మొగిలి శంకర్,గట్టు సంతోష్ కుమార్, కిష్టపర్, ప్రదీప్ రావ్, జాడిపోశం, చింటూ, గొర్లపల్లి విజయ్, ఎం రవీందర్, లతిప్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ జన్మదిన వేడుకలు



## కారణజన్ముడు కేసీఆర్...

కారణ జన్ములు కేసీఆర్ అని బీఆరెస్ నాయకులు శ్రీ కుంట కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన సందర్బంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి బీఆరెస్ జిల్లా నాయకులు కుంట కిరణ్ కుమార్ రెడ్డి హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కోసం కేసీఆర్ చేసిన త్యాగం మరువలేనిదని చావును సైతం లెక్క చేయకుండా రాష్ట్రాన్ని సాధించి సంక్షేమంతో సుబిక్షంగా పాలించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.కాగా తెలంగాణ ఉద్యమ సమయం నుండి కిరణ్ కుమార్ రెడ్డి బీఆరెస్ పార్టీలో ఉద్యమ కారుడిగా క్రమ శిక్షణ గల నాయకుడిగా, తెలంగాణ కిరణ్ గా గుర్తింపు పొందారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కొనియాడారు. కార్యక్రమంలో బి ఆర్ స్ జిల్లా నాయకులు - మందుల రమేష్ -, పొట్టవతి శ్రీనివాస్, - రవీందర్ గౌడ్, - పూజిత్ రెడ్డి , మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ వివిధ మండలాల నాయకులు తదితరులు ఉన్నారు



ఉద్యమ కెరటం, బెజ్జూర్ : మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో పార్టీ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేయగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మండల అధ్యక్షులు బుస సారయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం సాధించిన మహానేత కేసిఆర్ అని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మండల అధ్యక్షుడు తిరుపతి, సీనియర్ నాయకులు ఖాజా మొయినుద్దీన్, మాజీ ఉప సర్పంచ్లు మధుకర్, మోహన్ రావు, నాయకులు మహమ్మద్ సిరాజ్ అహ్మద్, మహేష్, కాజా శంషుద్దీన్ (బాబు), బిక్షపతి, మహమ్మద్ పసి, కళ్యాణ్, ముకుంద్, సాయి, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




ఉద్యమ కెరటం,ఉట్నూర్: బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ జన్మదిన వేడుకలు ఉట్నూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేకే కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా రక్తదానం, మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి తో సహా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్ రావు, మాజీ ఎంపీపీ ఎండీ సలీముద్దీన్ , న్యాయవాది కొమ్ము విజయ్,కాటం రమేష్, సింగరే భారత్, భారత్ చౌహన్,పెందుర్ ప్రభాకర్ , సిడం సోనారావు,దుట మహేందర్, ధావుల రమేష్.షైక్ షోకత్ అలీ, అజయ్, శామ్,వస్తారావు బి ఆర్ఎస్ వై నాయకులు కామేరి రాజు అంజాద్ ఖాన్. శ్రీకాంత్ కలిముద్దీన్ దినేష్ వాషిమ్ పర్వేజ్ సోహెల్ బండే నావాజ్ మెహరాజ్ ఖాన్ బొడ్డు నరేష్ సమీర్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం, పెంచికల్ పేట్: కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామపంచాయతీ ప్రైమరీ స్కూల్ లో పిల్లలకు బుక్స్, పెన్నులు, స్వీట్, అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధక్షుడు బిట్టి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బండి మహేష్, మండల నాయకులు రామిల్ల దేవాజీ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సతీష్ , నాయకులు గోపాల్, యాదవ్, సాయి పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం సిర్పూర్(టీ): సిర్పూర్ మండల కేంద్రంతో పాటుమండలంలోని గ్రామాల్లోసోమవారం రోజున తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సిర్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అస్లాంబిన్ అబ్దుల్లా, నియోజకవర్గ కోఆర్డినేటర్ మంగీలాల్, కో కన్వీనర్ లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు నందాజీ రవివర్మ, షేక్ చాంద్, సల్మాన్, భరత్, అరవింద్, విలాస్, గౌతమ్, సునీల్, ప్రకాష్, శ్రీశైలం, సంతోష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పరీక్షల్లో ట్రినిటీ సత్తా

**ఉద్యమ కెరటం, మంచిర్యాల :** మంచిర్యాల పట్టణంలోని ట్రినిటీ హై స్కూల్ విద్యార్థులు సివి రామన్ రాష్ట్ర స్థాయి పరీక్షల్లో బహుమతులు గెలుచుకొని తమ సత్తా చాటారు. ఆదివారం హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీలో బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొని వైస్ ఛాన్సర్ చేతుల మీదుగా బహుమతులు తీసుకున్నారు. ఈ పరీక్షలు గణితము శాస్త్రము, విజ్ఞాన శాస్త్రాలపై నిర్వహించగా 9వ తరగతి కి చెందిన ఆశ్లేష రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించగా జి.విజ్ఞాన్ 7 తరగతి విద్యార్థి ఆరో స్థానం సాధించాడు సాయి త్రినయ్ జిల్లా స్థాయి మొదటి స్థానాన్ని సాధించాడు. బహుమతుల సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జాన్ థామస్, వైస్ ప్రిన్సిపల్ బిజ్జు కురిమిల్ల ప్రశంసించారు.



ఉద్యమ కెరటం, ఇచ్చోడ : ఇచ్చోడలోని అభినందన్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ గౌడ్ - స్రవంతి ల నిచ్చితార్థ వేడుకకు ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి , బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ హాజరై - వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి నాయకులు సింగిరెడ్డి రామ్ రెడ్డి - బూర్ల శంకరయ్య - దాసరి ఆశన్న - దేరా క్రిష్ణ రెడ్డి - కొండూరి రవి - షేక్ ఖాలీద్ - మానే శంకర్ - దినేష్ గౌడ్ - భరత్ - శ్రవణ్ నాయక్ - నిమ్మల గౌతమ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్

ఉద్యమ కెరటం వార్తకు స్పందన

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** పిడిఎస్ బియ్యం పక్కదారి పడ్తునట్లు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, జోరుగా అక్రమ రేషన్ బియ్యం సరఫరా జరుగుతుందని ఉద్యమ కెరటం దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన వార్తలకు కొమరం భీమ్ ఆసిఫాబాద్ అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ ) డేవిడ్ స్పందించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తో కలిసి పౌరసరఫరాల ఉపతహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణా కు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ కార్యకలాపాలను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పి. డి. ఎస్. బియ్యం అక్రమంగా కొనడం, అమ్మడం చేసిన వారిపై పి. డి. ఎస్. కంట్రోల్ ఆర్డర్ 2016 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు చౌక ధరల దుకాణాల ద్వారా బియ్యాన్ని అందిస్తుందని, రేషన్ కార్డు దారులు ఈ బియ్యాన్ని కుటుంబ అవసరాల కోసం వినియోగించాలని, విక్రయించకూడదని తెలిపారు. ఎవరైనా పి. డి. ఎస్. బియ్యం అక్రమంగా కొనుగోలు, విక్రయించినట్లు గుర్తించినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారి రేషన్ కార్డు తొలగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



